# దేశభక్తిని పెంపొందించండి

## రామమోహన్ పిలుపు

**తిరువళ్ళూరు, న్యూస్‌టుడే:** విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు విద్యా సంస్థలు కృషి చేయాలని రైల్వే భద్రత విశ్రాంత కమిషనర్ రామమోహన్ పిలుపునిచ్చారు. తిరువళ్ళూరు సమీపంలోని కసవ గ్రామంలోని సేవాలయ విద్యాసంస్థ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తపాల బిళ్లల ప్రదర్శనను మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. సేవాలయ స్థాపకుడు మురళీధరన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో 20 దేశాలలో విడుదల చేసిన మహాత్మాగాంధీ తపాల బిళ్లలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ నేటి యువకుల్లో దేశభక్తి కరవైందన్నారు. కనుక ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. తపాల బిళ్ళలు సేకరించినరాజేష్‌ను ఆయన అభినందించారు. పరిసర గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి ఈ ప్రదర్శన తిలకించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న రామమోహన్



తపాల బిళ్లలను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

తిరువళ్ళూరు జిల్లా

# సమాచారం



గర్భిణీకి చెక్కు అందజేస్తున్న కలెక్టరు

## సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరండి

కలెకరు రాజేష్